



మునుగోడు ప్రజా ఆశీర్వాద సభా వేదికపై మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, యాదాద్రి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి నర్సింహారెడ్డి, జిల్లా మార్కండేయులు

# మునుగోడు గడ్డ.. గులాబీ అడ్డా



ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

**ప్రజా ఆశీర్వాద సభకు తరలొచ్చిన జనం..**

**సీం కేసీఆర్ ప్రసంగానికి చప్పట్ల మోత**



ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న జనం




మునుగోడులో గురువారం సాయంత్రం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బీఆర్ఎస్ జెండాలు, ఫ్లెక్సీలతో ఆ ప్రాంతమంతా గులాబీమయమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ రాక ఆలస్యమైనా వేచి చూసిన జనం.. బీఆర్ఎస్ అధినేతకు ఈలలు, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రసంగానికి జేజేలు పలికారు. సీఎం ప్రసంగం ప్రజలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ నెలకొంది.



కార్యకర్తల ఆనందోత్సాహం



మునుగోడు ప్రజా ఆశీర్వాద సభలో ధూంధాం జోష్



సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్.. పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



## మరోసారి అవకాశం ఇవ్వండి..
## మరింత అభివృద్ధి చేస్తా



చండూరు, అక్టోబర్ 26 : 'మునుగోడు గడ్డపైన సీఎం కేసీఆర్ కాలు పెట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ఉద్యమ కాలంలో కేసీఆర్ ఈ ప్రాంతంలో కలియదిరిగి ఇక్కడి ప్రజల బాధలు చూసి కన్నీరు పెట్టు కుండ్రు. గతంలో ఈ ప్రాంతం వారికి పిల్లనివ్వాలంటే భయప డేవాళ్లు. ఈ సమస్యల నుంచి బయట పడాలంటే మునుగో డుకు మంచి నీళ్లు ఇవ్వాలని తలిచి ముఖ్యమంత్రి కాగానే చౌటుప్పల్‌లో మిషన్ భగీరథ పైలాన్ ప్రారంభించారు. చర్ల గూడెం ప్రాజెక్టు కడుతుంటే ఓర్వలేకపోయిన వాళ్లు అనేక కేసులు పెట్టారు. అన్నింటినీ తిప్పికొట్టి నేడు ప్రాజెక్టు పనులు కొనసాగేలా చేశారు. నిత్యం ప్రజల్లో ఉండేవాడిగా నన్ను నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపిం చిండ్రు. 2018లో కల్లబొల్లి మాటలు చెప్పి ఒక్క కొబ్బరికాయతో 100 పనులు అవుతాయని అబద్ధపు ప్రచారంతో గెలిచి ప్రజలను మోసం చేసిండు రాజగోపాల్‌రెడ్డి. రూ.18వేల కోట్ల కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయిన ఆయన.. ఇప్పుడు కర్ణాటకలో కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్‌లోకి పోతున్నడు. ప్రజా సంక్షేమానికి కాదు.. ఆయన కాంట్రాక్టుల కోసమే పనిచేస్తాడు. ఉప ఎన్నికల్లో ప్రజలు అన్నీ గ్రహించి మళ్లీ నన్ను గెలిపిం చిండ్రు. అప్పుడు చెప్పిన హామీలన్నీ అమలు చేసుకున్నాం. కారును గెలిపిస్తే కారు నిండా నిధులు ఇస్తామని చెప్పి మాట తప్పకుండా ఇచ్చారు. మునుగోడు అభివృద్ధికి నేను అడిగిన నిధులను సీఎం కేసీఆర్ ఇచ్చారు. చండూరు రెవెన్యూ డివిజన్ చేశారు. సుమారు రూ.570 కోట్ల నిధులు ఇచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తక్కువ సమయంలో అన్ని పనులను ప్రారంభించుకున్నాం. అందులో కొన్ని పూర్తి చేసుకున్నాం. తక్కువ సమయం ఉన్నందున పనులన్నీ పూర్తి స్థాయిలో చేసుకోలేకపోయాం. మరోసారి అవకాశం ఇస్తే తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేసుకుందాం. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నా రక్తం దార పోస్తా. కేసీఆర్, మంత్రుల దీవెనలతో అభివృద్ధి చేస్తా. నా తుది శ్వాస ఉన్నంత వరకు ఈ ప్రాంత అభివృద్ధికి పనిచేస్తా'.

**- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**



మునుగోడు ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు